
# పాఠం 2



## ఒక్క బోధనాంశం

***సృష్టికర్తయైన దేవుడు అన్ని శక్తులకంటే బలవంతుడు***

సృష్టికర్తయైన దేవుడు అన్ని శక్తులకంటే బలవంతుడు

## బైబిలు కథ

***సృష్టికర్తయైన దేవుడు అన్ని శక్తులకంటే బలవంతుడు అని బోధించే కథను ఉపయోగించండి***

**శుభవార్త కథాపుస్తకం ఒకటి.** 10-13 పేజీలు. *అత్యధిక బలవంతుడు.*

పిల్లలకు శుభవార్త కథా పుస్తకంలోని చిత్రాలను చూపిస్తూ, వారికోసం 10-13 పేజీలలోని కథను చదవండి.

మీరు కథను చదివిన తర్వాత, ఇప్పుడు ఇది పిల్లలవంతు.

**పిల్లలు కథను తిరిగి చెప్పడం:** 1, 2 మరియు 1, 2 మరియు 1, 2 మరియు 1, 2 మరియు 1, 2 మరియు 1, 2... అనే పద్ధతిలో పిల్లలకు సంఖ్యలను ఇవ్వండి. 1 సంఖ్య వచ్చిన పిల్లవాడు 2 సంఖ్య వచ్చిన పిల్లవాడితో జంటకట్టాలి. 1 సంఖ్య వచ్చిన ప్రతి ఒక్కరూ తమ జంట అయిన 2 సంఖ్య వచ్చిన వారికి కథను తిరిగి చెప్పాలి. వారు చెప్పటం పూర్తిచేసిన తర్వాత, 2 సంఖ్య వచ్చిన ప్రతి ఒక్కరూ తమ జంట అయిన 1 సంఖ్యగల వారికి కథను తిరిగి చెప్పాలి. ప్రతి ఒక్కరూ చెప్పటం పూర్తి చేసిన తర్వాత, పిల్లలందరూ మళ్లీ ఒకే గుంపుగా కూడుకోవాలి.

### ప్రశ్నలు, జవాబుల పోటీ

పిల్లల్ని కథకు సంబంధించిన ప్రశ్నలు అడగండి. పిల్లల్ని రెండు జట్టులుగా చేయండి. మొదటి జట్టును ఒక ప్రశ్న అడగండి. మొదటి జట్టులో ఉన్న పిల్లలందరూ కలిసి ఒక్క జవాబునే నిర్ణయించుకొని ఉండాలి. వారు సరైన జవాబును ఇస్తే, మీరు వారి జట్టుకు ఒక పాయింటు ఇవ్వండి. ఒక వేళ మొదటి జట్టు సరైన జవాబును ఇవ్వకపోతే, అదే ప్రశ్నను రెండవ జట్టును అడగండి. రెండవ జట్టులో ఉన్న పిల్లలందరూ కలిసి ఒక్క జవాబునే నిర్ణయించుకొని ఉండాలి. వారు సరైన జవాబును ఇస్తే, అప్పుడు మీరు వారి జట్టుకు ఒక పాయింటు ఇవ్వండి.

ఆ పాయింట్ల మొత్తాన్ని ఒక నల్లబల్ల మీద లేదా ఒక కాగితం ముక్క మీదగానీ రాసి ఉంచండి.

# పాఠం 2



ఆ తర్వాత రెండవ జట్టును కథకు సంబంధించిన మరొక ప్రశ్నను అడగండి. రెండవ జట్టులో ఉన్న పిల్లలందరూ కలిసి ఒక్క జవాబునే నిర్ణయించుకొని ఉండాలి. వారు సరైన జవాబును ఇస్తే, అప్పుడు మీరు వారి జట్టుకు ఒక పాయింటు ఇవ్వండి. ఒకవేళ రెండవ జట్టు సరైన జవాబును ఇవ్వక పోతే, అదే ప్రశ్నను మొదటి జట్టును అడగండి. మొదటి జట్టులో ఉన్న పిల్లలందరూ కలిసి ఒక్క జవాబునే నిర్ణయించుకొని ఉండాలి. వారు సరైన జవాబును ఇస్తే, అప్పుడు మీరు వారి జట్టుకు ఒక పాయింటు  ఇవ్వండి.

కథను గురించిన ఒక ప్రశ్నను ఒక జట్టును, తరువాత ప్రశ్నను మరో జట్టును, ఇలా మారుస్తూ అడగండి.

ఒక పిల్లవాడు తప్పు జవాబును ఇస్తే, మంచిగా ప్రయత్నించావు, అయితే ఆ జవాబుకోసం కాదు నేను చూస్తున్నది అని ప్రోత్సహించండి. ఒక పిల్లవాడు సరైన జవాబును ఇస్తే, ఔను! బాగా చెప్పావు! అని చెప్పండి.

ఇక్కడ మీరు అడగదగిన కొన్ని ప్రశ్నలు వాటి జవాబులతో ఉన్నాయి.

సృష్టికర్తయైన దేవుడు అన్ని శక్తులకంటే బలవంతుడు

**'నేను సృష్టికర్తయైన దేవునిలా ఉంటాను' అని చెప్పేది ఎవరు?**
చెడ్డ ఆత్మ.

**ఈ నాటకనుండి మనం ఏమి నేర్చుకున్నాము?**
సృష్టికర్తయైన దేవుడు అత్యధిక బలవంతుడు.


**ఈ ఆత్మలయుద్ధం ఎక్కడ జరిగింది?**
పరలోకంలో.


**సృష్టికర్తయైన దేవుడు ఎందుకు అత్యధిక బలవంతుడు?**
ఆయనే అత్యధిక బలవంతుడు. ఎందుకంటే ఆయనే అన్నిటినీ సృష్టించాడు.


**సృష్టికర్తయైన దేవుడు అత్యధిక బలవంతుడని తెలుసుకోవడం నేడు మనకు ఎలా ఉపయోగపడుతుంది?**
సృష్టికర్తయైన దేవుడు అత్యధిక బలవంతుడని తెలుసుకోవడం అంటే చెడ్డ ఆత్మకు, చెడ్డ ఆత్మలన్నింటికీ నాపైన ఏ అధికారం లేదని అర్థం. సృష్టికర్తయైన దేవునికే నేను పాడతాను.

# పాఠం 2

## అభినయపాట







***సృష్టికర్తయైన దేవుడు అన్ని శక్తులకంటే బలవంతుడు అని బోధించే అభినయ పాటను ఉపయోగించండి***

సృష్టికర్తయైన దేవుడు - అత్యధిక బలవంతుడు (x3)
అత్యధిక (x3) అత్యధిక బలవంతుడు!

చెడ్డ ఆత్మలకు లేదుగా బలం (x3)
లేదుగా బలం (x3) లేదుగా బలం!

సృష్టికర్తయైన దేవుడు - అత్యధిక బలవంతుడు (x3)
అత్యధిక (x3) అత్యధిక బలవంతుడు!

## లక్ష్యపాఠం

***సృష్టికర్తయైన దేవుడు అన్ని శక్తులకంటే బలవంతుడు అని బోధించే ఒక లక్ష్యపాఠాన్ని ఉపయోగించండి.***

అతి చిన్న బాలుడికి, అతి పెద్ద బాలుడికి మధ్య, లేదా అతి చిన్న పిల్లకి, అతి పెద్ద పిల్లకి మధ్య చేతులతో కుస్తీ పట్టించండి. అత్యధిక బలవంతుడు ఎలా గెలుస్తాడో చూపిస్తూ, సృష్టికర్తయైన దేవుడు అత్యధిక బలవంతుడు, ఎప్పుడూ గెలుస్తాడని వివరించండి. చెడ్డ ఆత్మలు ఓడించబడ్డాయి. అవి పోరాటంలో ఓడిపోయాయి.

## బైబిలు కంఠస్థ వాక్యం ఆట

సృష్టికర్తయైన దేవుడు అన్ని శక్తులకంటే బలవంతుడు

***సృష్టికర్తయైన దేవుడు అన్ని శక్తులకంటే బలవంతుడు అని బోధించే బైబిలు వాక్యాన్ని ఉపయోగించండి***

**ప్రకటన 12:8** *'ఆ ఘటసర్పానికి (చెడ్డ ఆత్మ) తగినంత శక్తి ఉండనందువల్ల ఓడిపోయి పరలోకంలో వాటి స్థానాన్ని పోగొట్టుకొన్నాయి.'*

**మర్మయుక్తమైన చిత్రపదాలు:** చదవటం పిల్లలు నేర్చుకొని ఉండకపోతే, పదాలకు బదులుగా చిత్రాలను వాడండి. బైబిలు కంఠస్థ వాక్యంనుండి ఒక పదాన్ని ఒక కాగితపు ముక్కమీద రాయండి. మరొక కాగితపు ముక్కమీద (అదే పరిమాణం గలది) ఆ బైబిలు కంఠస్థ వాక్యంనుండి మరొక పదాన్ని రాయండి. మరొక కాగితపు ముక్కమీద (అదే పరిమాణం గలది) బైబిలు కంఠస్థ వాక్యంనుండి మరొక పదాన్ని రాయండి. ఇలా బైబిలు కంఠస్థ వాక్యంలోని పదాలన్నీ కాగితపు ముక్కల మీద రాయాలి. 'తగినంత' 'శక్తి' 'ఉండనందువల్ల' అని రాసి ఉన్న కాగితాలమీద 30 పాయింట్లు అని చిన్న అక్షరాలతో రాయండి. మిగిలిన ప్రతి కాగితపు ముక్కమీద చిన్న అక్షరాలతో 5 పాయింట్లు అని రాయండి.

ఏ ఒక్కరు కూడా పదాలు లేదా పాయింట్లు చూట్టానికిగానీ, వాక్యాన్ని కలపనుగానీ వీలులేకుండా ఈ కాగితపు ముక్కలన్నీ వెనక్కి తిప్పండి.

# పాఠం 2

పిల్లల్ని రెండు జట్టులుగా చేయండి. ఒక పిల్లవానిని ఎన్నుకొని, తన జట్టుకోసం ఒక కాగితపు ముక్కను ఎంపిక చేసుకోమనండి. ఎంపిక చేసుకున్న కాగితపు ముక్కను వెనుకకు తిప్పి, వారి జట్టుకు వచ్చిన పాయింట్లను ఒక అట్టముక్కమీద రాయండి.

పాయింట్లన్నిటి మొత్తాన్ని నల్లబల్లమీదగాని లేదా మరొక కాగితపు ముక్కమీదగానీ రాసి ఉంచండి.

**సృష్టికర్తయైన దేవుడు అన్ని శక్తులకంటే బలవంతుడు**

తన జట్టుకోసం ఒక కాగితపు ముక్కను ఎంపిక చేసుకునేందుకు ఒక పిల్లవానిని ఎన్నుకోండి. ఎంపిక చేసుకున్న కాగితపు ముక్కను వెనుకకుతిప్పి, వారి జట్టుకు వచ్చిన పాయింట్లను అట్టముక్కమీద రాయండి. అన్ని పదాలు ప్రకటించే వరకు ఒకమారు ఒక జట్టు, తరువాత మరొక జట్టు, ఇలా మార్చి మార్చి తీసుకోవాలి.

సరైన క్రమంలో ఎవరు పెట్టగలరో అడగండి. వారు (మొదట చేయి పైకి ఎత్తినవారు) విజయవంతమయితే, వారి జట్టుకు లాభాంశంగా 10 పాయింట్లు లభిస్తాయి. వారి జట్టే గెలుస్తుంది.

చదవడం ఎలాగో పిల్లలు ఇంకా నేర్చుకోకపోతే, పిల్లలు కంఠస్థం చేసేలా మీరే ఆ పదాలను సరైన క్రమంలో పెట్టి,  బైబిలు కంఠస్థ వాక్యాన్ని చెప్పండి.

ప్రతి ఒక్కరూ చప్పట్లుకొట్టి, గెలుస్తున్న జట్టును సంతోషపెడతారు. పిల్లలు చూడడానికి బైబిలు కంఠస్థ వాక్యం పదాలున్న కాగితపు ముక్కలను సరైన క్రమంలో పెట్టి ఉంచండి.

## వాస్తవిక అన్వయింపు

***సృష్టికర్తయైన దేవుడు అన్ని శక్తులకంటే గొప్ప బలవంతుడని బోధించే ఒక వాస్తవిక అన్వయింపును ఉపయోగించండి***

సృష్టికర్తయైన దేవుడు అత్యధిక బలవంతుడు అని తెలుసుకోవడం అంటే చెడ్డ ఆత్మకు, చెడ్డ ఆత్మలన్నిటికీ నాపైన ఏ అధికారం లేదని అర్థం. సృష్టికర్తయైన దేవునికే నేను పాడతాను.

**ప్రార్థన:** సృష్టికర్తవైన దేవా, నీవు అత్యధిక బలవంతుడవై యున్నందుకు నీకు కృతజ్ఞతలు. నేను నీకే పాడటాన్నిబట్టీ, చెడ్డ ఆత్మకు, చెడ్డ ఆత్మలన్నిటికీ నాపైన ఏ అధికారం లేకపోవటాన్నిబట్టీ నీకు కృతజ్ఞతలు. ఎందుకంటే నీవు అత్యధిక బలవంతుడవు. నీవు నాకోసం పోరాటాన్ని గెలిచావు. ఆమేన్.

# పాఠం 3



సృష్టికర్తయైన దేవునికి మనం అవిధేయులమై, చీకటిలో తప్పిపోయినప్పుడు కూడా సృష్టికర్తయైన దేవుడు మనల్ని ప్రేమిస్తుంటాడు

## ఒక్క బోధనాంశం

***సృష్టికర్తయైన దేవునికి మనం అవిధేయులమై, చీకటిలో తప్పిపోయినప్పుడు కూడా సృష్టికర్తయైన దేవుడు మనల్ని ప్రేమిస్తుంటాడు***

## బైబిలు కథ

***సృష్టికర్తయైన దేవునికి మనం అవిధేయులమై, చీకటిలో తప్పిపోయినప్పుడుకూడా సృష్టికర్తయైన దేవుడు మనల్ని ప్రేమిస్తుంటాడని బోధించే కథను ఉపయోగించండి***

**శుభవార్త కథాపుస్తకం ఒకటి.** 14-24 పేజీలు. *చీకటిలో తప్పిపోయారు.*

**ఉపకరణాలు:** చిత్రాన్ని గీయటానికి నల్లబల్ల, సుద్దముక్క, లేదా చిత్రాన్ని గీయటానికి మన్ను, కర్రపుల్ల, లేదా చిత్రాన్ని గీయటానికి కాగితం, పెన్సిలు. పిల్లలకు ఒక గట్టి అట్ట లేదా గట్టి కాగితం, పెన్సిలు, తుడిపే రబ్బరు అవసరం. చిత్రిస్తూ కథను చెప్పండి.

1, 2, 3 కథను ఆరంభించండి...



మొదటి పురుషున్ని మరియు స్త్రీని నేను చూస్తున్నాను.

సృష్టికర్తయైన దేవుడు ఇలా అనటం నేను వింటున్నాను, 'మంచి-చెడ్డల చెట్టు పండ్లను తినవద్దు.'

మొదటి పురుషుడు మరియు స్త్రీ వినటం లేదు...వినటం లేదు...వినటం లేదు.



చెడ్డ ఆత్మ ఇలా అనటం నేను వింటున్నాను, 'మీరు సృష్టికర్తయైన దేవుడిలా ఉంటారు. మంచి-చెడ్డల చెట్టు పండ్లను తినండి.'

మొదటి స్త్రీ వింటోంది...వింటోంది...వింటోంది.

మొదటి స్త్రీ ఇలా అనటం నేను వింటున్నాను, 'నేను సృష్టికర్తయైన దేవుడిలా ఉంటాను. మంచి-చెడ్డల చెట్టు పండ్లను నేను తింటాను.'



మొదటి స్త్రీ తింటోంది...తింటోంది...తింటోంది.

మొదటి పురుషుడు ఇలా అనటం నేను వింటున్నాను, 'నేను సృష్టికర్తయైన దేవుడిలా ఉంటాను. మంచి-చెడ్డల చెట్టు పండ్లను నేను తింటాను.'




మొదటి పురుషుడు తింటున్నాడు...తింటున్నాడు...తింటున్నాడు.

మొదటి పురుషున్ని మరియు స్త్రీని చూడటానికి నేను ప్రయత్నిస్తాను. మొదటి పురుషుడు మరియు స్త్రీ దాక్కొంటున్నారు.

# పాఠం 3





సృష్టికర్తయైన దేవుడు ఇలా అనటం నేను వింటున్నాను, 'నేను యింకా మిమ్మల్ని ప్రేమిస్తున్నాను!'

'నేను మిమ్మల్ని రక్షిస్తాను. మీరు నన్ను కనుగొంటారు.'

సృష్టికర్తయైన దేవుడు వస్తున్నాడు...

## ప్రశ్నలు, జవాబుల పోటీ

పిల్లల్ని కథకు సంబంధించిన ప్రశ్నలు అడగండి. పిల్లల్ని రెండు జట్టులుగా చేయండి. మొదటి జట్టును ఒక ప్రశ్న అడగండి. మొదటి జట్టులోఉన్న పిల్లలందరూ కలిసి ఒక్క జవాబునే నిర్ణయించుకొని ఉండాలి. వారు సరైన జవాబును ఇస్తే, మీరు వారి జట్టుకు ఒక పాయింటు ఇవ్వండి. ఒక వేళ మొదటి జట్టు సరైన జవాబును ఇవ్వకపోతే, అదే ప్రశ్నను రెండవ జట్టును అడగండి. రెండవ జట్టులో ఉన్న పిల్లలందరూ కలిసి ఒక్క జవాబునే నిర్ణయించుకొని ఉండాలి. వారు సరైన జవాబును ఇస్తే, అప్పుడు మీరు వారి జట్టుకు ఒక పాయింటు ఇవ్వండి.

ఆ పాయింట్లన్నిటి మొత్తాన్ని ఒక నల్లబల్ల లేదా ఒక కాగితం ముక్కమీదగానీ రాసి ఉంచండి.

ఆ తర్వాత రెండవ జట్టును కథకు సంబంధించిన మరొక ప్రశ్నను అడగండి. రెండవ జట్టులో ఉన్న పిల్లలందరూ కలిసి ఒక్క జవాబునే నిర్ణయించుకొని ఉండాలి. వారు సరైన జవాబును ఇస్తే, అప్పుడు మీరు వారి జట్టుకు ఒక పాయింటు ఇవ్వండి. ఒకవేళ రెండవ జట్టు సరైన జవాబును ఇవ్వక పోతే, అదే ప్రశ్నను మొదటి జట్టును అడగండి. మొదటి జట్టులో ఉన్న పిల్లలందరూ కలిసి ఒక్క జవాబునే నిర్ణయించుకొని ఉండాలి. వారు సరైన జవాబును ఇస్తే, అప్పుడు మీరు వారి జట్టుకు ఒక పాయింటు ఇవ్వండి.

కథను గురించిన ఒక ప్రశ్నను ఒక జట్టును, తరువాత ప్రశ్నను మరో జట్టును, ఇలా మారుస్తూ అడగండి.

ఒక పిల్లవాడు తప్పు జవాబును ఇస్తే, మంచిగా ప్రయత్నించావు, అయితే ఆ జవాబుకోసం కాదు నేను చూస్తున్నది అని ప్రోత్సహించండి. ఒక పిల్లవాడు సరైన జవాబును ఇస్తే, ఔను! బాగా చెప్పావు! అని చెప్పండి.

తర్వాత పేజీలో మీరు అడగదగిన కొన్ని ప్రశ్నలు, వాటి జవాబులతో ఉన్నాయి.

**సృష్టికర్తయైన దేవునికి మనం అవిధేయులమై, చీకటిలో తప్పిపోయినప్పుడు కూడా సృష్టికర్తయైన దేవుడు మనల్ని ప్రేమిస్తుంటాడు**

# పాఠం 3

**'నీవు సృష్టికర్తయైన దేవునిలా ఉంటావు. మంచి-చెడ్డల చెట్టులోనివి తిను', అని ఎవరు చెప్పారు?**
చెడ్డ ఆత్మ.

సృష్టికర్తయైన దేవునికి మనం అవిధేయులమై, చీకటిలో తప్పిపోయినప్పుడు కూడా సృష్టికర్తయైన దేవుడు మనల్ని ప్రేమిస్తుంటాడు

**మొదటి పురుషుడు మరియు స్త్రీ ఎవరి మాట విన్నారు, సృష్టికర్తయైన దేవునిదా లేదా చెడ్డ ఆత్మదా?**
చెడ్డ ఆత్మ.

**సృష్టికర్తయైన దేవునినుండి మొదటి పురుషుడు మరియు స్త్రీ ఎందుకు దాక్కున్నారు?**
సృష్టికర్తయైన దేవుని మాట వారు విననందుకు, సృష్టికర్తయైన దేవుడు చేయవద్దని చెప్పిన పని చేసినందుకు వారు సిగ్గుపడ్డారు.


**మొదటి పురుషుడు మరియు స్త్రీ ఆయననుండి దాక్కున్న తర్వాత, వారితో సృష్టికర్తయైన దేవుడు ఏమి చెబుతాడు?**
'నేను ఇంకా మిమ్మల్ని ప్రేమిస్తున్నాను! నేను మిమ్మల్ని రక్షిస్తాను. మీరు నన్ను కనుగొంటారు.'

**ఈ కథ సృష్టికర్తయైన దేవుని గురించి మనకు ఏమి తెలియజేస్తుంది?**
సృష్టికర్తయైన దేవుడు మనల్ని ప్రేమిస్తున్నాడు.

**సృష్టికర్తయైన దేవుడు అత్యధిక బలవంతుడు అని తెలుసుకోవడం నేడు మనకు ఎలా సహాయపడుతుంది?**

సృష్టికర్తయైన దేవుడు అత్యధిక బలవంతుడు అని తెలుసుకోవడం అంటే, చెడ్డ ఆత్మకు, చెడ్డ ఆత్మలన్నిటికీ నా పైన ఏ అధికారంలేదని అర్థం. సృష్టికర్తయైన దేవునికే నేను పాడతాను.


**కథను చిత్రించమని పిల్లల్ని అడగండి.**



x2


## అభినయపాట

***సృష్టికర్తయైన దేవునికి మనం అవిధేయులమై, చీకటిలో తప్పిపోయినప్పుడుకూడా సృష్టికర్తయైన దేవుడు మనల్ని ప్రేమిస్తుంటాడు అని బోధించే అభినయ పాటను ఉపయోగించండి***



x2


సముద్రమంత విశాలము - పరలోకమంత ఎత్తైనది
సముద్రమంత విశాలము - పరలోకమంత ఎత్తైనది



x2

లోతైన నదియంత లోతైనది - నా యేసుని ప్రేమ
లోతైన నదియంత లోతైనది - నా యేసుని ప్రేమ.

ఘోర పాపిని నేనైను - యేసుని ప్రేమకు పాత్రుడను
ఘోర పాపిని నేనైను - యేసుని ప్రేమకు పాత్రుడను



x2

ఆయన వాక్యం నేర్పును,
ఆయన ప్రేమ నను తాకును - నన్ను రక్షించునని!

ఆయన వాక్యం నేర్పును,
ఆయన ప్రేమ నను తాకును - నన్ను రక్షించునని!

# పాఠం 3

## లక్ష్యపాఠం

***సృష్టికర్తయైన దేవునికి మనం అవిధేయులమై, చీకటిలో తప్పిపోయినప్పుడుకూడా సృష్టికర్తయైన దేవుడు మనల్ని ప్రేమిస్తుంటాడు అని బోధించే లక్ష్యపాఠాన్ని ఉపయోగించండి***

**ఉపకరణాలు:** ఒక పెద్ద కాగితం, ఒక కత్తెర.

హృదయం ఆకారంలో చిత్రాన్ని గీసి, హృదయం లోపల **'సృష్టికర్తయైన దేవుని ప్రేమ'** అని రాయండి. **'సృష్టికర్తయైన దేవుని ప్రేమ'** అని రాసి ఉన్న కాగితాన్ని పిల్లలకు చూపించండి. సృష్టికర్తయైన దేవుని ప్రేమ అనేది మనమందరం ఉంచుకోగలిగిందీ, అలాగే మనం ఇచ్చివేయగలిగింది కూడా అని పిల్లలకు వివరించండి. కాగితం నాలుగు మూలలను చూపించండి.

**ఉపాధ్యాయుడు:** నేను సృష్టికర్తయైన దేవుని ప్రేమలోనుండి నా మూలల్లో ఒకదాన్ని మీకు ఇవ్వాలంటే, నా వద్ద ఎన్ని మూలలు మిగులుతాయి?

పిల్లలు జవాబిస్తారు: 4 - 1 = 3.

సృష్టికర్తయైన దేవునికి మనం అవిధేయులమై, చీకటిలో తప్పిపోయినప్పుడు కూడా సృష్టికర్తయైన దేవుడు మనల్ని ప్రేమిస్తుంటాడు

కత్తెరతో మూలల్లో ఒకదాన్ని కత్తిరించి, దాన్ని పిల్లల్లో ఒకరికి ఇవ్వండి.

**ఉపాధ్యాయుడు:** ఇప్పుడు ఎన్ని మూలలున్నాయో లెక్కించండి.

పిల్లలు జవాబిస్తారు: 1, 2, 3, 4... 5!

**ఉపాధ్యాయుడు:** నా దగ్గర నాలుగు మూలలుండినవి. ఒక మూలను ఇచ్చివేశాను, ఇప్పుడు నా దగ్గర ఐదు మూలలున్నాయి!

ఇతర మూడు మూలలను కత్తిరించండి.

**ఉపాధ్యాయుడు:** ఇప్పుడు నా దగ్గర ఎన్ని మూలలున్నాయో లెక్కించండి.


పిల్లలు జవాబిస్తారు: 1, 2, 3, 4, 5, 6, 7... 8!

ఈ మూలల మాదిరిగానే, దేవుని ప్రేమ మీరు ఇచ్చిన కొద్దీ అంత పెద్దదిగా పెరుగుతూనే ఉంటుంది.


సృష్టికర్తయైన దేవుని ప్రేమ ఎంత పెద్దదంటే, అది ఎంత పెద్దదో మనం లెక్క పెట్టలేము.

# పాఠం 3

## బైబిలు కంఠస్థ వాక్యం ఆట



***సృష్టికర్తయైన దేవునికి మనం అవిధేయులమై, చీకటిలో తప్పిపోయినప్పుడుకూడా సృష్టికర్తయైన దేవుడు మనల్ని ప్రేమిస్తుంటాడు అని బోధించే బైబిలు వాక్యాన్ని ఉపయోగించండి***



**కీర్తన 103:4** *'దేవుడు (సృష్టికర్తయైన దేవుడు) మన ప్రాణాన్ని సమాధి నుండి రక్షిస్తున్నాడు. ఆయన ప్రేమ, జాలి మనకు ఇస్తున్నాడు.'*



**పదచిత్ర వలయం:** పిల్లలు ఒక వలయాకారంలో కూర్చోవాలి. బైబిలు కంఠస్థ వాక్యాన్ని పిల్లలకు చూపించండి. పదానికి పదం బయటికి చదవండి. పిల్లలకు వచ్చేంతవరకు వారిని దానిని పునరుక్తం చేయమని చెప్పండి. బైబిలు కంఠస్థ వాక్యాన్ని పిల్లలనుండి దాచిపెట్టండి.

ఒక బంతిని, లేదా ఉండగాచేసిన కాగితపు ముక్కనుగాని ఒక పిల్లవానికి విసిరివేయండి.

ఆ పిల్లవాడు బంతిని తప్పనిసరిగా పట్టుకొని, బైబిలు కంఠస్థ వాక్యంలోని మొదటి పదాన్ని చెప్పాలి. తర్వాత ఆ పిల్లవాడు బంతిని వెనక్కి మీకు వేయాలి. ఆ తర్వాత మీరు బంతిని మరొక పిల్లవానికి విసరండి. అతను తప్పనిసరిగా బంతిని పట్టుకొని బైబిలు కంఠస్థ వాక్యంలోని తర్వాత పదాన్ని చెప్పాలి. తర్వాత ఆ పిల్లవాడు బంతిని వెనక్కి మీకు విసరాలి. ఆ తర్వాత మీరు మరొక పిల్లవానికి బంతిని విసరాలి. అతను బంతిని పట్టుకొని, కంఠస్థ వాక్యంలోని తర్వాత పదాన్ని చెప్పాలి. బైబిలు కంఠస్థ వాక్యాన్ని లేఖన ఆధారమైన కీర్తనల గ్రంథం 103వ అధ్యాయం, 4వ వాక్యం అని సహా చెప్పేవరకూ పునరుక్తం చేయండి.

సృష్టికర్తయైన దేవునికి మనం అవిధేయులమై, చీకటిలో తప్పిపోయినప్పుడు కూడా సృష్టికర్తయైన దేవుడు మనల్ని ప్రేమిస్తుంటాడు

## వాస్తవిక అన్వయింపు

***సృష్టికర్తయైన దేవునికి మనం అవిధేయులమై, చీకటిలో తప్పిపోయినప్పుడుకూడా సృష్టికర్తయైన దేవుడు మనలను ప్రేమిస్తుంటాడు అని బోధించే ఒక వాస్తవిక అన్వయింపును ఉపయోగించండి***

సృష్టికర్తయైన దేవుడు మనలను ప్రేమిస్తున్నాడని తెలుసుకోవడం అంటే, సృష్టికర్తయైన దేవుడు మనల్ని రక్షించగలడని మనం నమ్మవచ్చు అని అర్థం.

**ప్రార్థన:** సృష్టికర్తవైన దేవా! నన్ను నిత్యం ప్రేమిస్తున్నందుకు నీకు కృతజ్ఞతలు. నేను నీకు లేదా ఇతరులకు వ్యతిరేకంగా ఏదైనా మాట్లాడినప్పుడు, ఆలోచించినప్పుడు లేదా చేసినప్పుడుకూడా నీవు నన్ను ప్రేమిస్తుంటావు. నీవు నన్ను రక్షిస్తావు గనుక నీకు కృతజ్ఞతలు. సృష్టికర్తవైన దేవా! నీవు ఎవరో, నీవు నన్ను ఎంతగా ప్రేమిస్తున్నావో, నా కోసం ఏమి చేశావో తెలుసుకోవటానికి నాకు సహాయం చేయి. ఆమేన్.

**బహుమతి:** శుభవార్త *కథాపుస్తకం* ఒకటిని ప్రతి పిల్లవానికి వారి సొంత ప్రతిని ఇవ్వండి. వారి శుభవార్త కథాపుస్తకం ఒకటి ప్రతిని చదవటానికి ప్రతి పిల్లవానికి సహాయపడండి.